ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 10-2-2026 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో రేపు పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.
2. డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను మార్చి 15లోగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ష్ణారావు అధికారులను ఆదేశించారు.
3. బీజేపీ అభ్యర్థి మృతితో మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎన్నికను వాయిదా వేసినట్లుగా రిటర్నింగ్ అధికారి శివయ్య ప్రకటించారు.
4. రేపు పోలింగ్ జరగనున్న పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

--------------------------

**Mpl polling...**

రాష్ట్రంలోని 116 పురపాలక సంఘాలు, 7 కార్పోరేషన్ల ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బ్యాలెట్ పేపర్ల ద్వారానే పోలింగ్ నిర్వహించి, ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని ప్రకటించింది. మొత్తం 2 వేల 996 వార్డులలో, 52 లక్షల 43 వేల మంది ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం, 8 వేల 203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు

చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుడిట్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు చర్యలు చేపట్టారు.

( డెస్క్)

-------------------------

**Digital crop survey...**

రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను మార్చి 15లోగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ష్ణారావు అధికారులను ఆదేశించారు. నిన్న నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సీజినల్ డిజిటల్ క్రాప్ సర్వే ఉపకరిస్తుందని అన్నారు. సమీక్షలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ సలహాదారుడు రాజీవ్ చావ్లా మాట్లాడుతూ...ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల్లో డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కాగా, ఇప్పటి వరకు రాష్ట్రంలోని 10 వేల 877 గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే చేపట్టామని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

( డెస్క్)

-----------------------------

**Labour holiday – kamareddy**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో రాష్ట్రంలోని 116 పురపాలక సంఘాలు, 7 కార్పోరేషన్ల పరిధిలో కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేశారు. ఈ మేరకు సంబంధిత జిల్లా సహాయ కార్మిక కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలు, వ్యాపార, వాణిజ్య సంస్థలలో పని చేస్తున్న కార్మికులకు వేతనంలో కూడిన సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించే యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

( పిటీసీలు)

-------------------------

**Manchiryala - cotton**

మంచిర్యాల జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా అంతటా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 2025- 26 పత్తి సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

**( పిటీసీ - మంచిర్యాల)**

-------------------------

రాజన్న సిరిసిల్ల

కేంద్ర ప్రభుత్వం కూలీల కోసం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీ వికా మిషన్ నీ తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయమని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఉపాధి హామీ దినసరి కూలి అల్లం రాజేశం చెప్పారు. 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం అనే నిర్ణయం కూలీలకు ప్రయోజనం చేకూర్చేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ ఉపాధి కూలీ అల్లం రాజేశం**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

--------------------------

**కరీంనగర్ – పోలింగ్ ఏర్పాట్లు**

కరీంనగర్ జిల్లాలో పురపాలక సంఘాల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లకు పూర్తి చేశారమని అధికారులు తెలియజేశారు. కరీంనగర్ లో 66 డివిజన్లకు గాను 477 పోలింగ్ కేంద్రాలు, చొప్పదండిలో 14 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్

కమిషనర్ సయ్యద్ ముస్తక్ అహ్మద్ తెలియజేశారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**బైట్ సయ్యద్ ముస్తక్ అహ్మద్**

**పీటీసీ - కరీంనగర్**

------------------------

**Polling cancelled**

మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎన్నికను వాయిదా వేసినట్లుగా రిటర్నింగ్ అధికారి శివయ్య ప్రకటించారు. ఆరో వార్డు నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడంతో మున్సిపల్ ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికను వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, మహదేవప్ప ఆత్మహత్యకు సంబంధించి ఆయన భార్య సత్తెమ్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని స్థానిక పోలీసులు చెప్పారు.

**( పిటిసీ - మహబూబ్ నగర్)**

------------------------

**Dgp pc**

రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ రోజు హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ 116 పురపాలక సంఘాలు, 7 కార్పోరేషన్ల పరిధిలో పోలింగ్ శాంతియుతంగా జరగడానికి అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. హైదరాబాద్ మినహా ఎన్నికలు జరగనున్న పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందన్నారు. ఇప్పటి వరకు 4315 మందిని బైండోవర్ చేశామని, 1,183 లైసెన్సుడ్ ఆయుధాలను

స్వాధీనపర్చుకున్నామని, ఎన్నికలకు సంబంధించి 319 కేసులు నమోదయ్యాయన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం ఘటనపై ధర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

**( ఎం ఎస్ ఎం)**

------------------------

**బీజేపీ**

మక్తాల్ లో బీజేపీ అభ్యర్థి అనుమానస్పద మృతి పట్ల డీజీపీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఒక ప్రజాప్రతినిధి వేధింపుల కారణంగానే మహా దేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డాడని బీజేపీ శ్రేణులు ఆరోపించాయి. ఆ దారణ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఎంఎస్ఎం**

--------------------

**BJP Ramachandrarao**

మహదేవప్ప ఆత్మహత్యకు మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి , ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయన్నారు.

**( PN)**

---------------------------

**khamma mlp polling**

ఖమ్మం జిల్లాలో మున్సిపల్ పోలింగ్ కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఏదులాపురం, వైరా, మధిర, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లోని 117 వార్డులకు గాను మొత్తం 242 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాలను

సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలన చేయనున్నారు. పోలింగ్ ఏర్పాట్లపై ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అన్వర్ అలీ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**బైట్.....అన్వర్ అలీ**

**( పిటిసి - ఖమ్మం)**

----------------------

**indiramma housing -nlg**

పేదల సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి, నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ చంద్రశేఖర్ కు సూచించారు.

**(పిటిసి - నల్లగొండ)**

-------------------------

**B KOTHAGUDEM**

భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ తెలిపారు. 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని డీఎస్పీ వివరించారు.

**( పిటిసీ - భద్రాద్రి కొత్తగూడెం)**

----------------------------------

**పీఎం శ్రీ స్కీమ్**

పీఎం శ్రీ స్కీమ్ కింద వరంగల్ జిల్లాలో ఎంపికైన 16 పాఠశాలలపై అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలో మైలిక వసతులు, పరిశుభ్రత, విద్యా భోదన స్థాయి ఆశించిన విధంగా లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - వరంగల్**

----------------------

**అగ్ని ప్రమాదం...**

హైదరాబాద్‌లోని మదీనాగూడ నారాయణ స్కూల్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. స్కూల్ సెల్లార్ నుండి ఒక్కసారిగా దట్టమైన పొగ రావడంతో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యం విద్యార్థులను స్కూల్ నుండి బయటికి పంపారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

**( పిటిసీ హైదరాబాద్)**

-------------------------

**Warangal**

యువత దేశభక్తి భావంతో జాతీయ ఐక్యతను చాటాలని వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అన్నారు. నైతిక విలువలు అలవర్చుకొని సేవారంగాల వైపు కూడా దృష్టి సారించాలని కోరారు. మేరా యువ భారత్ – వరంగల్ ఆధ్వర్యంలో హన్మకొండలో ఐదు రోజుల పాటు అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో చాహత్ బాజ్పాయ్ సందేశమిచ్చారు. జాతీయ సమైక్యతపై అవగాహనతో యువత దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

**( పిటిసీ – వరంగల్ )**

---------------------------

**REV LS – ADJOURN**

వివిధ అంశాలపై ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభ ఈరోజు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. అంతకుముందు, ఉదయం సభ తొలిసారి వాయిదా పడి 12 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు, సంబంధిత మంత్రులు తమ శాఖలకు సంబంధించిన పత్రాలను సభ ముందు ఉంచారు. ఆ తర్వాత ప్రిసైడింగ్ అధికారి పి.సి. మోహన్ 2026-27 సాధారణ బడ్జెట్‌పై చర్చను ప్రారంభించేందుకు ప్రయత్నించారు, అయితే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ అడ్డుకవోడంతో సభను వాయిదా వేశారు.

NSD

----------------------------